**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.29-05-2020 శుక్రవారం ఉదయం గం.11-30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

1/5- శ్రీ ఎండి.జిక్రియ గారు విజయవాడ నగరపాలక సంస్థలో గల పబ్లిక్ హెల్త్ సెక్షన్ నందు సూపరింటెండెంట్ గా పనిచేయుచున్నారు. వారు ది.15-02-2020న గల తమ అర్జీ నందు తన యొక్క ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఆఫీసు విధులను సక్రమముగా నిర్వర్తించలేక పోవుచున్నాననియూ, కావున తనకు ది.31-05-2020 నుండి స్వచ్ఛందముగా పదవీ విరమణ చేయుటకు అనుమతించ వలసిందిగా ఆఫీసు వారిని కోరియున్నారు. సర్వీసు రిజిష్టర్ ను పరిశీలించగా వీరికి ది.28-02-2021 వరకు సర్వీసు ఉన్నది. ఆఫీసు వారు ది.19-03-2020న వీరి స్వచ్ఛంద పదవీ విరమణ గురించి మరియొకసారి పునరాలోచించుకొనవలసినదిగా నోటీసు ద్వారా తెలియజేయడమైనది. దరిమిలా వారు ది.19-03-2020న ఆఫీస్ వారు ఇచ్చిన నోటిసునకు తను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు నిశ్చయించుకొనియున్నాననియూ కావున ది.31-05-2020 సాయంత్రం నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

G.O.Ms.no.413, Finance & Planning (FW.Pen-I) Dept., Dt.19-11-1977 మరియు Rule-43 of A.P. Revised Pension Rules, 1980 ప్రకారము 20 సంవత్సరముల సర్వీసు పూర్తి అయిన పిదప ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 3 నెలల ముందుగా నోటీసు యిచ్చి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అర్హులు. శ్రీ ఎండి.జిక్రియ, సూపరింటెండెంట్ గారు ది.31-03-1986న ఉద్యోగములో చేరినారు మరియు ఇప్పటివరకు 34 సంవత్సరముల సర్వీసు పూర్తిచేసి యున్నారు.

కావున, శ్రీ ఎండి.జిక్రియ, సూపరింటెండెంట్ గారిని ది.31-05-2020 సాయంత్రం నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(C1-132187/2019 ENo.819842)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

| | |
|---|---|
| నుండి: | **టు:** |
| శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ., | మహారాజశ్రీ ప్రత్యేక అధికారి, |
| సెక్రటరీ. | నగరపాలక సంస్థ, విజయవాడ |
| విజయవాడ నగరపాలక సంస్థ, | మరియు జిల్లా కలెక్టర్, |
| విజయవాడ. | కృష్ణా. |

తేది.29-05-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.29-05-2020 శుక్రవారం ఉదయం గం.11.30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.

నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

ది.29-05-2020 శుక్రవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన
కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానము

| | |
|---|---|
| 1/5 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.